హితబోధ



# సండే స్కూల్ పాఠాలు

శ్రీమతి ఫ్రాన్సిస్ ఫాంటెన్



# కాపీరైట్

**హితబోధ సండే స్కూల్ పాఠాలు:**
**రచయిత**: శ్రీమతి ఫ్రాన్సిస్ ఫౌంటెన్
**అనువాదం**: శ్రీమతి జి. విజయ లక్ష్మి
**కాపీ టైపిస్ట్**: శ్రీ వై. దివాకర్ రెడ్డి

**యాక్టివిటీ**: శ్రీమతి రూత్ ఫౌంటెన్ (UK)
**అనుసరించి చేసినవారు**: శ్రీమతి వై. మెర్సీ దీప్తి (ఇండియా)

**కవర్ డిజైన్ & యాక్టివిటీ ఎడిటింగ్**: గ్రేస్ డిజైన్ స్టూడియో, హైదరాబాద్.
(వెబ్‌సైట్: www.itsgdstudio.com)

కాపీరైట్ నోటీసు:

* వాణిజ్య ప్రయోజనాల కోసం ముందుగా పబ్లిషర్ దగ్గర నుండి వ్రాతపూర్వక అనుమతి లేకుండా ఈ ప్రచురణ లోని ఏ భాగం కూడా, ఎటువంటి రూపంలో అంటే – ఫోటో కాపీ, రికార్డింగ్, ఎలక్ట్రానిక్ మరియు ఏ ఇతర పద్ధతుల ద్వారా తిరిగి ప్రచురించడం గాని, పంపిణీ చేయడం గాని, ప్రసారం చేయడం గాని చేయకూడదు.

* వాణిజ్యేతర ప్రయోజనాల కోసం, ఈ ప్రచురణలో ఉన్న మెటీరియల్ ని ఎలాంటి మార్పులు చేయకుండా ఉచితంగా పంపిణీ చేయవచ్చు.

హితబోధ ( hithabodha.com ), భారతదేశం ద్వారా ప్రచురించబడింది.
©Mayflower Christian Bookshop వారి అనుమతితో,
స్ప్రింగ్ రోడ్ ఎవాంజెలికల్ చర్చి,
సౌతాంప్టన్, UK.
అన్ని హక్కులు ప్రత్యేకించబడ్డాయి.

# ఉపాధ్యాయులకు ఉపదేశము

సండే స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న ఒక టీచర్ ద్వారా ఈ బైబిల్ పాఠాలు వ్రాయబడ్డాయి. టీచర్లు ఎవరి పద్ధతిలో వారు బోధించినప్పటికి, ఇవి వారి సిద్ధపాటులో ఎంతగానో సహాయపడాలి అని మా ప్రార్థన.

**పాఠ్య భాగము వివరణ యొక్క లక్ష్యం:**

* బైబిల్ లో వ్రాయబడిన భాగాలను వివరముగా తెలియజేస్తూ, వాటికి ఇతర వాక్యభాగాలతో గల సంబంధమును తెలుపుట.
* పిల్లల మధ్య పరిచర్య చేయనివారు కూడా సులభమైన రీతిలో బోధించుటకు సహాయపడుట.
* చిన్న పిల్లలకు బైబిల్ లోని ప్రదేశాలు, పరిస్థితులు, వ్యక్తుల గురించిన పూర్తి సమాచారాన్ని బోధించుట. కానీ బైబిల్ లో లేని విషయాలను ఇది ఖచ్చితమైనవి అని ఎంత మాత్రము బోధించ కూడదు. అటువంటి సమయాలలో " బహుశా, కాబోలు ,ఊహించ వచ్చు, ఉండవచ్చు అను కొనవచ్చు" అనే పదాలను వాడాలి. ఉదాహరణ: గొర్రెల కాపరి ఎంతో సంతోషంగా పాటలు పాడుతూ గొర్రెలను మేపుతూ ఉండవచ్చు.
* ప్రతి పాఠం యొక్క ఉద్దేశము,లక్ష్యం, ముఖ్యాంశములను గురించి వివరించడం మంచిది.

**పాఠములను బోధించుటకు సిద్ధపాటు:**

* మీరు చెప్పబోయే పాఠ్య భాగము ముందుగా మీ హృదయాలకు ఆశీర్వాదకరంగా ఉండునట్లు ప్రార్థించండి. వారము మొదటి రోజు నుండే మీరు సిద్ధపడితే బాగుంటుంది అని సూచన.
* సూచించబడిన బైబిల్ భాగాలను, వచనాలను తప్పకుండా చదవండి. పాఠంలోని ప్రధానమైన విషయాలు, ముఖ్య సందేశముల మీద ఎక్కువ దృష్టి ఉంచండి.
* మీరు సిద్ధపడుతున్న సమయములో క్రింది విషయాలు గుర్తుంచుకోవడం మంచిది.
  - పిల్లల వయస్సు
  - బైబిల్ పట్ల వారికి ఉన్న జ్ఞానం
  - క్రైస్తవ సిద్ధాంతాల పట్ల వారికి ఉన్న అవగాహన
* పాఠ్యభాగము లను ఎక్కువ సార్లు చదవడం వలన క్లాసులో మీ నోట్స్ పిల్లల ముందు చూడవలసిన అవసరం ఉండదు
* పిల్లలు శ్రద్ధగా, ఆసక్తిగా వినడానికి కొన్ని బొమ్మలు పెయింటింగ్స్ వాడితే మంచిది.

**పాఠములను బోధించు విధానము:**

* సండే స్కూల్ కు వారి బైబిల్ ను తెచ్చుకొన వలసినదిగా పిల్లలను ప్రోత్సహించండి. వారి ముందు మీ బైబిల్ తెరచి ఉంచడం మంచిది. పిల్లల వయస్సు ఆధారంగా ఒకటి లేదా రెండు వచనాలు మాత్రం చదివించండి.
* పిల్లలు అర్థం చేసుకునే శక్తిని అనుసరించి స్పష్టంగా, వివరంగా, సులభంగా బోధించండి. ఎక్కువ సమయం పిల్లలకు ఏకాగ్రత ఉండదు అని గుర్తుంచుకోండి.
* ముందు పాఠాలలో నేర్చుకున్న విషయాలను తిరిగి గుర్తు చేయడం మంచిది.
* క్రైస్తవ విశ్వాసానికి పునాది వంటి సత్యాలను వారికి మరల మరల గుర్తు చేయండి.
  - ఉదాహరణ: బైబిల్ సత్యమైనది
  - యేసుప్రభువు నిజమైన దేవుడు

– మిమ్మల్ని ప్రశ్నలు అడగడం ద్వారా వారికి ఉన్న సందేహాలు అనుమానాలు

– పోగొట్టుకోవడానికి ప్రోత్సహించండి.

* పిల్లలకు ఉన్న భయాలు, ఆందోళనలు, సమస్యలు మీతో భయం లేకుండా చెప్పగలిగిన స్వేచ్ఛ వారికి కలిగించండి. వారి పట్ల ప్రేమను శ్రద్ధ కనపరచండి.

* ప్రార్థనతో మీ క్లాస్ ను ముగించండి.

# విషయాలు

1. Series 1: సృష్టి నుండి బాబెలు - పరిచయం . . . . . . . . . . . . . . . . . . . . 1
2. దేవుడు మానవుని సృజించుట . . . . . . . . . . . . . . . . . . . . . . . . . 2

## అధ్యాయము 1: Series 1: సృష్టి నుండి బాబెలు - పరిచయం

ఈ పాఠ్య భాగములు అత్యంత ప్రధానమైనవి. ఎందుకంటే సృష్టికి సంబంధించిన సత్యాలు వీటిలో వివరించబడ్డాయి. పరిణామ సిద్ధాంతం గురించి ఎంతో స్వేచ్ఛగా స్కూల్ లో విద్యార్థులకు బోధిస్తున్న ఈ దినాలలో సత్యాన్ని వారికి సరిగా వివరించుటకు ఇది చక్కని అవకాశం. దేవుని సత్యాలు వారి హృదయాలలో నాటబడునట్లు ప్రార్థించవలసిన అవసరత ఎంతో ఉంది. ఆదికాండములో మొదటి 11 అధ్యాయముల నుండి ప్రస్తుత పాఠ్య భాగములు తీసుకొనబడినవి. మీకు చక్కగా అర్థం కావడానికి ముందుగా ఈ అధ్యాయాలు చదువుకుంటే మంచిది.

* దేవుడు ఎవరు? – ఆయన గొప్ప సృష్టికర్త. ఆయన శక్తిమంతుడు, జ్ఞానవంతుడు, ప్రేమామయుడు, దయ కలిగిన వాడు, సృష్టికి అవసరమైన వాటన్నింటిని సమకూర్చే వాడు (1–4 పాఠాలు).
* మానవుడు ఎలాంటివాడు? – మానవుడు అవిధేయత,చెడుతనము, అపనమ్మకముతో నిండి తనకు ఇష్టమైన త్రోవలో నడిచేవాడు, పరిశుద్ధుడైన దేవుని న్యాయవిధులు కంటె, సాతాను యొక్క చెడు ఆలోచనలు అనుసరించేవాడు (5–7,9–10 పాఠాలు).
* పాపక్షమాపణకై దేవుని మార్గము – ఆదాము హవ్వల ద్వారా లోకములో పాపము ప్రవేశించింది, కాని దేవుడు తన కృపను బట్టి రక్తము ద్వారా పాపుల రక్షణకై మార్గాన్ని ఏర్పరిచాడు. యుక్త కాలమున దేవుని గొర్రెపిల్లగా లోకరక్షకుని గా ప్రభువైన యేసు ఈ భూమి మీదకు వచ్చి సాతాను అధికారాన్ని నాశనం చేశాడు. (6–7 పాఠాలు).
* దేవుని మార్గమును తృణీకరిస్తున్న మానవుడు – దేవుని హెచ్చరికలను దయను, సహనాన్ని మానవులు తిరస్కరిస్తూనే ఉన్నారు. జలప్రళయము తరువాత కూడా కయీను, నోవహు దినములలో వలె వారికి ఇష్టమైన చెడు త్రోవలో మానవులు నడుచుట 12వ అధ్యాయములో స్పష్టంగా చూడవచ్చు. అందువలన వారికి శిక్ష తప్పలేదు.

బైబిల్ మొత్తం అర్థం చేసుకోవడానికి ఈ అధ్యాయాలు పునాది వంటివి. ఆదికాండమును కొన్నిసార్లు “ఆదికాండము సువార్త” అని అంటారు. మానవ పతనము తరువాత దేవుడు ఏర్పరచిన రక్షణ మార్గమును మనము ఈ అధ్యాయాలలో స్పష్టంగా చూడగలము (హెబ్రీ 9:22).

# అధ్యాయము 2:   దేవుడు మానవుని సృజించుట

**ఆదికాండము 1:26-31, 2:7-8, 2:18-25, కీర్తన 8**

**ఉద్దేశము/లక్ష్యము**: దేవుని సృష్టిలో అతి ముఖ్యమైనది మానవ సృష్టి అని చూపుట. దేవుడు ఆదాము యొక్క అవసరాన్ని గుర్తించి సాటి అయిన సహాయముగా హవ్వను ఇచ్చుట. మన అవసరాలు కూడా దేవునికి తెలుసు అని బోధించుట.

**ముఖ్యాంశము**: నీటితో మీరు ఇంటిని కట్టగలరా? గడ్డి నుండి కారును తయారు చేయగలరా? అసాధ్యం కదా! మనకు అసాధ్యమే, కాని నేలమంటి(మట్టి) తో దేవుడు చేసిన అద్భుతాన్ని గురించి ఈ రోజు మనం తెలుసుకుందాం. మనం కొంచెం మంటిని తీసుకుని ఏదైనా సజీవమైన వస్తువు తయారు చేయడానికి ప్రయత్నించినా అది వీలు పడదు. కానీ అది దేవునికి సాధ్యమే.

**దేవుడు ఆదామును నిర్మించుట**: ఆరు దినములలో దేవుడు అద్భుతమైన సృష్టిని చేశాడు అని గత వారం చూశాము. మనుష్యులను సృజించడానికి ముందు భూమిని అన్ని విధాలుగా దేవుడు సిద్ధపరిచాడు. ఒకవేళ మనుష్యులను ముందే నిర్మించి ఉంటే ఏమి జరిగేది ? అది ఎంతో భయంకరంగా ఉండేది. వారు నీటిలోనే ఉంటూ మొదటి రెండు రోజులు ఆహారం లేకుండా ఉండేవారు.

దేవుడు జ్ఞానవంతుడు దయ కలిగినవాడు. మానవుని చేయుటకు ముందే సమస్తాన్నిసృష్టించి, ఆరవ దినమువరకు మనిషిని సృష్టించలేదు. మనుష్యులను నేలమంటి నుండి సృష్టించాలి అని దేవుడు నిర్ణయించుకున్నాడు. మొదటి మానవునికి దేవుడు ఆదాము అని పేరు పెట్టాడు. దీని గురించి ఆలోచించండి. మానవుడిని దేవుడు తప్ప మంటి నుండి మరి ఎవరు చేయగలరు? అది అద్భుతమైన సృష్టి, మన శరీరం ఎంత అద్భుతంగా తయారు చేయబడింది అని ఆలోచించండి – కళ్ళు, చెవులు, కాళ్లు, చేతులు. శరీరములో ప్రతి అవయవము చక్కగా అమర్చబడింది. ఆదాము చిన్న పిల్లవానిగా సృష్టించబడలేదు కాని పెద్దవానిగానే చేయబడ్డాడు. దేవుడు ఆదామును మంటితో నిర్మించిన తరువాత అతని జీవవాయువును ఊదినప్పుడు (2:7) అతనికి జీవము వచ్చింది. అతను నడవగలిగే, మాట్లాడగలిగే, నవ్వగలిగే జీవిగా ఉన్నాడు. నరుని కోసం తాను సిద్ధం చేసిన అందమైన వాటిని ఆదాము అనుభవిస్తూ ఆనందంగా ఉండాలి అని దేవుడు ఇష్టపడ్డాడు. ఆదాము జంతువుల నన్నింటిని కాపాడుతూ వాటిపై అధికారము కలిగి ఉండులాగున దేవుడు నియమించాడు. దేవుడు ఏదెను అనే అందమైన తోటలో ఆదామును ఉంచాడు. దేవుడు చేసిన వాటన్నింటినీ ఆదాము ఎంతో ఆసక్తిగా చూసి ఉండవచ్చు – అక్కడ ఉన్న జంతువులు, చేపలు, చెట్లు, మొక్కలు,అందమైన పువ్వులు అన్నింటిని.

**ఆదాముకు ఇవ్వబడిన మొదటి పని**: దేవుడు ఆదామును సృజించిన తరువాత ఒక ముఖ్యమైన అని అతనికి అప్పగించాడు. అన్ని జంతువులకు పక్షులకు ఆదాము పేర్లు పెట్టునట్లు దేవుడు వాటిని రప్పించాడు. అతనికి ఇష్టమైన పేరు పెట్టవచ్చు అని దేవుడు ఆదాముతో చెప్పాడు (2:19). ఆదాము తన దగ్గరకు వచ్చిన జంతువులను పక్షులను చూసి వాటిని ఎంతగానో ప్రేమించాడు, కాని వాటితో మాట్లాడలేకపోయాడు. ఆదాము ఒంటరిగా ఉన్నాడు. తనతో మాట్లాడుతూ కలిసి ఉండుటకు తన వంటి మరొకరి అవసరము ఆదాముకు కలిగింది. ఆదాము హృదయాన్ని దేవుడు గ్రహించగలిగాడు. ఆదామును చూసిన దేవుడు – " నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు. వానికి సాటి అయిన సహాయమును వానికొరకు చేయుదును" అని నిశ్చయించుకున్నాడు (2:18).

**దేవుడు హవ్వను నిర్మించుట**: దేవుడు ఆదాముకు గాఢనిద్ర కలుగజేసి అతడు నిద్రించినప్పుడు అతని ప్రక్కటెముకలలో ఒక దానిని తీసి ఆ చోటును మాంసముతో పూడ్చి వేశాడు. తరువాత దేవుడు ఆదాము నుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీగా నిర్మించి ఆదాము నొద్దకు తీసుకొని వచ్చాడు (2:21-22). నిద్ర మేల్కొనిన ఆదాము ఆ స్త్రీని చూచి ఎంతో సంతోషించి ఉంటాడు. ఆదాము ఆ స్త్రీకి హవ్వ అని పేరు పెట్టాడు. హవ్వ తన ప్రక్కటెముక నుండి నిర్మించబడినది అని ఆదాముకి తెలుసు (2:23). హవ్వను బట్టి అతను ఎంతగానో దేవునికి కృతజ్ఞతలు తెలియజేసి ఉండవచ్చు. ఆదాముకు ఇప్పుడు అందమైన భార్య తోడుగా దొరికింది. వారిద్దరూ ఒకరినొకరు ప్రేమించుకుంటూ ఒకరిపట్ల ఒకరు శ్రద్ధ కలిగి ఉండసాగారు. ఆదాము యొక్క ఆలోచనలను హవ్వ అర్థం చేసుకోగలదు, వారు ఒకరితో ఒకరు మాట్లాడు

కొనగలరు, దేవుడు ఆదాముకు అవసరమైన దానిని సమకూర్చాడు.

**దేవుడు ఆదామును తన పోలిక చొప్పున చేయుట**: మొదట ఆదాము హవ్వలు ఎంతో మంచితనము దయ కలిగి పరిపూర్ణులుగా ఉండేవారు. వారు ఎలాంటి పొరపాటు చేయలేదు, వారికి ఎటువంటి బాధలు లేవు, మరణము అంటే వారికి తెలియదు. దేవుడు వారిని తన స్వరూపములో సృజించాడు. అంటే మానవులు దేవునివలె ఉన్నారు అని మనం అనుకొనరాదు, ఎందుకంటే దేవుడు ఆత్మ గనుక ఆయనకు శరీరము లేదు (యోహాను 4:24). మానవులలో కూడా ఆలోచనాశక్తి, మనస్సాక్షి, ఆత్మ అనేది దేవుడు ఉంచాడు గనుక వారు దేవుని పోలిన వారు గా ఉన్నారు.

**మనకు ఆలోచించే మనస్సు ఉంది** మనము ఆలోచించగలము, ప్రణాళికలు రూపొందించగలము, వివేకముగా ప్రవర్తించగలము, విషయాలను గుర్తుంచు కొనగలము. దేవుడు మనకు ఇచ్చిన ఐదు జ్ఞానేంద్రియాలతో మనము చూడగలము, వినగలము, రుచి చూడగలము, వాసన చూడగలము, స్పర్శను అనుభవించగలము. జంతువులకు కూడా అవే జ్ఞానేంద్రియాలు ఉన్నప్పటికి అవి మన వలె వాటిని ఉపయోగించుకొనలేవు. మనము బొమ్మలు గీయగలము, గిటార్ వాయించగలము, పుస్తకాలను చదవగలము. గుర్రము వీణ వాయించగలదా ? పిల్లి కంప్యూటర్ తో పని చేయగలదా? అవి అటువంటి పనులు ఏమి చేయలేవు. దేవుడు మానవులకు జ్ఞానము ప్రసాదించాడు. దేవునితో సమానమైన జ్ఞానము మనుష్యులకు లేకపోయినా, దేవుని పోలిక కలిగి జ్ఞానము కలిగి ఉన్నారు.

**మనకు మనస్సాక్షి ఉంది** మంచి చెడులకు ఉండే తేడా చెప్పగలిగిన మనస్సాక్షి దేవుడు మనలో ఉంచాడు. దేవుడు మంచి చెడులను గూర్చి న్యాయం చెప్పగలడు. దేవుడు ఎటువంటి చెడు లేనివాడు. మనం కూడా మంచి చెడులను అర్థం చేసుకొనునట్లు దేవుడు మనకు మనస్సాక్షిని అనుగ్రహించాడు. మనము అబద్ధం చెప్పినా ఎవరినైనా మోసం చేసినా మన మనస్సాక్షి మెల్లని స్వరం తో లోపలి నుండి మనలను హెచ్చరిస్తూ ఉంటుంది. ఇతరులను ప్రేమించడం, సహాయపడటం మంచి పని అని మనకు మన మనసాక్షి తెలుపుతుంది. జంతువులకు మనస్సాక్షి ఉండదు. పిల్లి వంట గదిలో పాలు దొంగతనంగా తాగినప్పటికి తప్పు చేసాను అని బాధ పడదు. కొన్ని పనులు చేయకుండా జంతువులకు శిక్షణ ఇవ్వగలము కాని తప్పు చేస్తున్నప్పుడు అది తప్పు అని గ్రహించగలిగే మనస్సాక్షి వాటికి ఉండదు.


**మనకు ఆత్మ ఉంది** దేవుడు ఆదాములో ఆత్మను ఉంచాడు. ఈ ఆత్మ ద్వారానే ఆదాము దేవుని ప్రేమించి, ఆయనతో మాట్లాడ గలిగాడు. జంతువులు దేవునితో మాట్లాడలేవు. అవి చనిపోయినప్పుడు వాటిని పాతిపెట్టడమే వాటి అంతము. మానవులమైన మనము మరణించినప్పుడు మనలను కూడా పాతిపెడతారు. కాని మన శరీరాలు మట్టిలో కలిసిపోయినా ఆత్మ నిత్యము జీవించి ఉంటుంది. దేవుడు మనలను ఆయన పోలిక చొప్పున నిత్యము జీవించునట్లు సృష్టించాడు.

**సందేశము**: దేవుడు తన సృష్టిని ఆరు దినములలో పూర్తి చేశాడు. దేవుడు చేసిన సృష్టిని చూసినప్పుడు అది చాలా మంచిదిగా కనిపించింది. ప్రతి మొక్కకు జంతువుకు పక్షికి చేపకు ఏది అవసరమో దేవునికి తెలుసు. ఆదాము హవ్వలు నివసించుటకు స్థలం కూడా ఆయన ఏర్పాటు చేశాడు. అంతా సంపూర్ణంగా చేయబడింది. దేవుని సృష్టిలో అన్నిటికన్నా అద్భుతం మానవుని సృష్టి. ఎందుకనగా వారు దేవుని స్వరూపములో చేయబడ్డారు. ఆదాముతో కలిసి జీవించడానికి దేవుడు హవ్వను భార్యగా ఇచ్చాడు. ఆదాము హవ్వలను దేవుడు ఎంతగానో ప్రేమించాడు, వారు సంతోషంగా జీవించటానికి అవసరమైన వాటన్నింటిని దేవుడు వారికి సమకూర్చాడు. దేవుడు కరుణామయుడు!

**అన్వయింపు**: ఆదాము హవ్వల అవసరాలను తెలిసి కొనగలిగిన దేవుడు, మన అవసరాలు కూడా గ్రహించగలడు. ఒంటరిగా దుఃఖంలో మనము ఉన్నట్లయితే, దేవునికి ప్రార్థించి మన బాధలు చెప్పుకొనవచ్చు. ప్రభువైన యేసు దేవుని కుమారుడు అయినప్పటికిని భూమిపై ఉన్నప్పుడు శరీరముతో ఉన్నాడు కనుక కష్టములను గురించి ఆయనకు తెలుసు (హెబ్రీ 4:15). మన పరిస్థితులను గురించి యేసు అర్థం చేసికొనగలడు. మనము ప్రభువైన యేసుకు చెందిన వారము అయితే, ఆయన మనకు మంచి స్నేహితుడుగా ఉంటాడు. మనం హృదయపూర్వకముగా ప్రార్థించినప్పుడు ఆయన తప్పక మన ప్రార్థన వింటాడు. ఆయన మన అందరినీ ఎంతగానో ప్రేమిస్తున్నాడు. ఆయన యందు విశ్వాసముంచినట్లయితే తప్పక మన అవసరాలను తీరుస్తాడు.

**కంఠతవాక్యము**: దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను (ఆదికాండము 1:27)

# దేవుడు మానవుని సృజించుట




ఆదాము అన్ని జంతువులకు పేర్లు పెట్టాడు, అప్పుడు
అతను ఒంటరిగా ఉండకుండా దేవుడు ఆదాము హవ్వను
అనుగ్రహించాడు. ఆది 2

# దేవుడు మానవుని సృజించుట

ఆదాము అన్ని జంతువులకు పేర్లు పెట్టాడు,
అప్పుడు అతను ఒంటరిగా ఉండకుండా
దేవుడు అతనికి హవ్వను అనుగ్రహించాడు.

ఆది 2






హవ్వ బొమ్మను కత్తిరించి ఆదాము చేతి
కింద పెట్టి అతికించండి.

# పదాలను వెతకండి

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| ఛ | య | ఛ | త | భి | భ | జ్ఞా | ఋ | ఋ | ధ |
| పు | రు | షు | డు | ర | య | న | ఏ | ఋ | భి |
| పి | సూ | ర్యు | డు | భ | య | ము | త | ఘ | య |
| చ్చు | న | క్ష | త్రా | లు | త | ఏ | త | ప | ధ |
| క | ధ | ప | ధ | య | తి | ఛ | భ | ఛ | ఛ |
| లు | భి | స్త్రీ | భి | శ | మిం | ఋ | ఏ | ఆ | భ |
| ఛ | య | శ | ఛ | ప | గ | త | త | ఘ | ఋ |
| త | య | భ | ప | క్షు | లం | ర | భ | ధ | ఆ |
| త | భ | ప | ఘ | లు | య | ధ | త | ధ | ర |
| ఘ | ఋ | ర | శ | ధ | భి | ఏ | ఘ | య | ప |

మీకు ఇవ్వబడిన ఈ పదాలను పైన ఉన్నయాక్టివిటీలో గుర్తించండి.

1. పురుషుడు
2. స్త్రీ
3. పక్షులు
4. సూర్యుడు
5. నక్షత్రాలు
6. తిమింగలం
7. పిచ్చుకలు
8. జ్ఞానము